## Agro-Advisories sent to farmers

## Paddy (2016-2017)

| Sl.No. | Date of Dissemination | Message |
|---|---|---|
| 1 | 17-09-2016 | సుడిదోమ - పొలం అడపా దడపా ఆరబెట్టాలి, ఎసిఫేట్ 1.5 గ్రా./లీటరు నీరు - పిచికారి. ఉధృతిని పెంచే క్లోరోపైరిఫాస్, లాంబ్డా సైహాలోత్రిన్, ప్రొఫెనోఫాస్ పిచికారి చేయరాదు |
| 2 | 29-09-2016 | అకాల వర్షాలు, రాత్రి తక్కువ ఉష్ణోగ్రతలు - అగ్గి తెగులు వచ్చే అవకాశం- ట్రైసైక్లజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రోథైయోలోన్ 2 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ./ లీటరు నీరు –పిచికారి |
| 3 | 29-09-2016 | పాము పొడ తెగులు-తెగులు వ్యాపించిన కలుపు మొక్కల కొసం గట్ల పర్యావేక్షణ, గట్ల మీద కలుపు తీసివేయాలి. హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా వాలిడామైసిన్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ./లీటరు నీరు - 15 రోజుల వ్యవది లో - రెండు సార్లు- పిచికారి. |
| 4 | 05-10-2016 | ఉష్నోగ్రతలు పెరుగుతున్న కారణం గా సుడిదోమ ఉధృతి పెరిగే అవకాశం - పొలం అడపా దడపా ఆరబెట్టాలి, పిల్ల పురుగులు ఎక్కువగా ఉన్నట్లైతే బుప్రోఫెసిన్ 320 మి.లీ. ఒక ఎకరానికి పిచికారి చేయాలి లేదా డైనోటెఫ్యురాన్ 80 గ్రా. లేదా ఎసిఫేట్ 300 గ్రా. లేదా ఇథోఫెంప్రాక్స్ 400 మి.లీ. ఎకరానికి మందులు మార్చి పిచికారి చేయాలి, ఉధృతిని పెంచే క్లోరిపైరిఫాస్, లాంబ్డా సైహాలోత్రిన్, ప్రొఫెనోఫాస్ పిచికారి చేయరాదు |
| 5 | 21-10-2016 | కంకి నల్లి: పోటాకు ఈనె, తొడిమ దగ్గర ఊదా రంగు మచ్చలు గమనించినట్లైతే కంకి నల్లి నివారణకు, గింజలు నల్లగా మారడం తగ్గించడానికి డైకోఫాల్ (1లీ./ఎకరానికి ), ప్రొపికోనజోల్ (200 మి.లీ/ఎకరానికి) కలిపి పిచికారి చేయాలి. |
| 6 | 27-10-2016 | ఈనిక దశలో ఉన్న వరిలో పొట్ట కుళ్ళు తెగులు వల్ల లేదా ఇతర శిలీంధ్రాల వల్ల గింజలు నల్లగా మారకుండా ఉండడానికి ప్రొపికొనజోల్ @ 200 మి.లీ. ఎకరానికి పిచికారి చేయాలి. కంకి నల్లి ఆశించిన చేలల్లో ప్రొపికొనజోల్ తో పాటు స్పైరోమెసిఫెన్ 200 మి. లీ. ఎకరానికి పిచికారి చేయాలి. |
| 7 | 05-11-2016 | కంకి నల్లి ఆశించిన చేలల్లో ప్రొపికొనజోల్ 200 మి. లీ. తో పాటు స్పైరోమెసిఫెన్ 200 మి. లీ. ఎకరానికి పిచికారి చేయాలి. |
| 8 | 25-11-2016 | యాసంగి వరి నారుమడి చేసుకోవడానికి అనుకూలమైన సమయం. ఎర్ర మల్లెలు(WGL 20471), కూనారం సన్నాలు(KNM 118), బతుకమ్మ(JGL 18047), కాటన్ దొర సన్నాలు(MTU 1010), తెల్ల హంస(RNR 10754), |

| | | |
|---|---|---|
| | | అంజన(JGL 11118), తెలంగాణ సోన (RNR 15048) రకాలు యాసంగి లో నాటుకోవడానికి అనుకూలంగా ఉంటాయి. |
| 9 | 08-12-2016 | నారుమడి యాజమాన్యం- 1.నరుమడి లో సాయంత్రం సమయంలో నీరు తీసివేసి మళ్ళీ ఉదయాన్నే నీరు పెట్టాలి. 2. నారుమడి పై మంచు కురవకుండా కాపాడుకోవడానికి రాత్రి వేళలో కర్రల సహాయంతో పాలీతిన్ పరద కప్పుకోవాలి. |
| 10 | 04-01-2017 | కాండం తొలుచు పురుగు (మొగి పురుగు): నాటు వేసే ముందు నారు కొనలను త్రుంచి నారు వేయాలి. ఇలా చేయడం వలన కొనలపై ఉండే గ్రుడ్ల సముదాయం ప్రధాన పొలంలోకి రాకుండా నివారించబడుతుంది. |
| 11 | 03-02-2017 | కాండం తొలుచు పురుగు (మొగి పురుగు): నాటు వేసే ముందు నారు కొనలను త్రుంచి నారు వేయాలి. ఇలా చేయడం వలన కొనలపై ఉండే గ్రుడ్ల సముదాయం ప్రధాన పొలంలోకి రాకుండా నివారించబడుతుంది |
| 12 | 03-02-2017 | కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎకరానికి 8 కిలోలు లేదా క్లోరాన్ట్రనిలిప్రోల్ (ఫర్టెరా) గుళికలు ఎకరానికి 4 కిలోలు వేసుకోవాలి. |
| 13 | 13-02-2017 | జింకు లోపం-నాటిన 2 నుంచి 4 లేదా 6 వారాల్లో ముదురాకు చివర్లో మధ్య ఈనెకు ఇరు పక్కల తుప్పు లేదా ఇటుక రంగు మచ్చలు.దీని నివారణకు లీటరు నీటికి 2గ్రా. జింకు సల్ఫేటును కలిపి 5 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి. |
| 14 | 01-03-2017 | చౌడు భూముల్లో మొక్కలు ఎండిపోతున్నట్లైతే నీరు తీసి మరల నీరు పెట్టవలెను |
| 15 | 01-03-2017 | కాండం మొదట్లో కుళ్ళు గమనించినట్లైతే వెంటనే ఒక లీటరు నీటికి 1 మి. లీ. ప్రోపికొనజోల్ (టిల్ట్) కలిపి మొక్క మొదట్లో కూడా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలి. |
| 16 | 30-03-2017 | వరి సన్న పొట్ట దశలో ఉన్నట్లైతే కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఉంది. పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎకరానికి 8 కిలోలు లేదా క్లోరాన్ట్రనిలిప్రోల్ (ఫర్టెరా) గుళికలు ఎకరానికి 4 కిలోలు వేసుకోవాలి. |
| 17 | 19-05-2017 | అనేక రకాలైన చీడపీడలను మరియు తెగుళ్ళను నివారించుకొనుటకు వేసవి లో లోతు దుక్కులు దున్నుకోవడం తప్పనిసరి |

## Cotton (2016-2017)

| Sl.No. | Date of Dissemination | Message |
|---|---|---|
| 1 | 17-09-2016 | పూత, పిందె రాలుట - ప్లానోఫిక్స్ @ 1 ఎం.ఎల్/5 లీటర్ నీటికి, బీ.టి ప్రత్తి లో ఐతే మెగ్నీషియం సల్ఫేటు @ 10 గ్రా/1 లీటరు నీటికి మరియు బోరాన్ @ 1.5 గ్రా/1 లీటరు నీటిలో - వారం వ్యవధిలో - రెండు సార్లు - పిచికారి |
| 2 | 24-09-2016 | వరుస బెట్ట తర్వాత అకాల వర్షాలు - చెలక, ఎర్ర చెలక నేలలు- ఆల్టర్నేరియా కాండం మచ్చ తెగులు వచ్చే అవకాశం - టిల్ట్ 1మి. లీ. లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ./ లీటరు నీరు - పిచికారి |
| 3 | 24-09-2016 | మబ్బులతో కూడిన వాతావరణం - పచ్చదోమ ఉధృతి - ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఫ్లోనికామిడ్ 0.3 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./ లీటరు నీరు - పిచికారి |
| 4 | 5-10-2016 | అకాల వర్షాలు-బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు వచ్చే అవకాశం- 10 లీటర్ల నీటిలో 30 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ + 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ - 10 రోజుల వ్యవధి లో రెండు సార్లు పిచికారి |
| 5 | 05-10-2016 | భూమి లో అధిక తేమ- వర్టిసీలియం వడలు తెగులు వచ్చే అవకాశం- లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 1గ్రా. కార్బండిజం ను మొక్క మొదళ్ళు తడిచేటట్లుగా పోసుకోవాలి. |
| 6 | 13-10-2016 | బెట్ట వాతవరణం- పిండి నల్లి పెరిగే అవకాశం ఉంది - పిండి నల్లి ఆశించిన మొక్కలను గమనించినట్లైతే తీసి నాశనం చేయాలి, ఉధ్రుతి అధికంగా ఉంటే ప్రొఫెనోఫాస్ 3 మి. లీ. /లీటరు నీరు + స్టిక్కర్ ( శాండోవిట్ లేదా ధనువిట్) 1 మి. లీ/లీటరు నీటికి కలిపి మొక్క బాగా తడిచేటట్లుగా పిచికారి చేయాలి. |
| 7 | 13-10-2016 | ఆకుల మీద మరియు కాయల మీద మచ్చలు గమనించినట్లైతే కార్బండిజం @ 1గ్రా./లీటరు నీటికి లేదా క్లోరొథలోనిల్ @ 2గ్రా./లీటరు నీటికి లేదా కార్బండిజిం+మాంకోజెబ్ (సాఫ్) @ 2.5 గ్రా. / లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి |
| 8 | 19-10-2016 | బెట్ట వాతావరణం - తెల్ల దోమ - ఎకరానికి 10-15 పసుపు రంగు జిగరు ఎరలను ఏర్పాటు చేయాలి, ఫిప్రోనిల్ 2 మి. లీ. లేదా ఎసిఫేట్ 1.5గ్రా. లేదా ట్రయజోఫాస్ 2మి.లీ. లీటరు నీటితో కలిపి పిచికారి - పై మందులను 5 మి.లీ వేప నూనె లేదా 5% వేప కశాయం లీటరు నీరు తో కలిపి పిచికారి చేయాలి. |
| 9 | 27-10-2016 | రాత్రి తక్కువ ఉష్ణోగ్రతలు-బూడిద తెగులు-ఆకుల మీద కోణాకారపు |

| | | |
|---|---|---|
| | | మచ్చలు,బూజు తెగులు ఆకుల అడుగు భాగాన ఏర్పడి, పండుబారి రాలిపోవడం- నీటిలో కరిగే గంధకము 3గ్రా. లేదా హెక్సాకొనజోల్ 2మి.లీ లేదా టెబుకొనజోల్ +ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 0.6 గ్రా. లీటరు నీటికి పిచికారి. |
| 10 | 03-11-2016 | గులాబి రంగు పురుగు ఆశించే అవకాశం- ఉనికిని గమనించడానికి ఎకరానికి 4 నుండి 8 లింగాకర్షక బుట్టలను అమర్చాలి. వరసగా 3 రోజులు బుట్టలలో 7 లేదా 8 తల్లి పురుగులు ఉంటే చర్యలు చేపట్టాలి. పురుగు ఆఅశించిన పూలను నాశనం చేయాలి.5% వేప గింజల కశాయం లేదా 5మి. లీ. వేప నూనెను లీటరు నీటికి కలిపి పిచికారి, క్లోరిపైరిఫాస్ 2.5 మి. లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 11 | 03-11-2016 | ఉదయం 8 గంటలలోపు మరియు సాయంత్రం 6 గంటల తర్వాత ప్రత్తిని పేరకూడదు.మంచు ఉన్న సమయంలో కూడ ప్రత్తిని పేరకూడదు. |
| 12 | 14-11-2016 | రాత్రి తక్కువ ఉష్ణోగ్రతలు-బూడిద తెగులు-ఆకుల మీద కోణాకారపు మచ్చలు,బూజు తెగులు ఆకుల అడుగు భాగాన ఏర్పడి, పండుబారి రాలిపోవడం- నీటిలో కరిగే గంధకము 3గ్రా. లేదా హెక్సాకొనజోల్ 2మి.లీ లేదా టెబుకొనజోల్ +ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 0.6 గ్రా. లీటరు నీటికి పిచికారి |
| 13 | 02-12-2016 | పేను బంక- అసిటామిప్రిడ్ 0.2 గ్రా. లీటరు నీటికి లేదా రిజెంట్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 14 | 04-01-2017 | తెల్ల దోమ - ఎకరానికి 10-15 పసుపు రంగు జిగురు ఎరలను ఏర్పాటు చేయాలి, స్పైరోమెసిఫెన్ @ 1మి.లీ. లీటరు నీటికి లేదా డయాఫెంథయూరాన్ @ 1.5 గ్రా. లీటరు నీటికి లేదా బుప్రోఫెసిన్ @ 1.6 మి.లీ. లీటరు నీటికి పిచికారి .- పై మందులను 5 మి.లీ వేప నూనె లేదా 5% వేప కశాయం లీటరు నీరు తో కలిపి పిచికారి చేయాలి |
| 15 | 03-02-2017 | పంట తీసిన తరువాత చేనులో గొర్రెలు, మేకలు, పశువులను మేపాలి.ప్రత్తి మోళ్ళను ట్రాక్టరు రోటవేటరుతో భూమిలో కలియదున్నాలి.ప్రత్తి మోళ్ళను ఇళ్ళ వద్ద పొయ్యిలో వాడేందుకు నిలువ చేయకూడదు. ప్రత్తి తీసిన తరువాత ఎండిన మోళ్ళను విచ్చుకోని కాయలను భూమిలో కలియ దున్నుట ద్వారా పురుగు కోశస్థదశలను నాశనం చేయవచ్చు. నీటి వసతి ఉన్నప్పటికీ ప్రత్తిని ఆరు నెలలకు మించి పొడిగించకూడదు |
| 16 | 01-03-2017 | నీటి వసతి ఉన్నప్పటికీ ప్రత్తిని ఆరు నెలలకు మించి పొడిగించకూడదు. ప్రత్తి తీసిన తరువాత ఎండిన మోళ్ళను విచ్చుకోని కాయలను భూమిలో కలియ దున్నుట ద్వారా పురుగు కోశస్థదశలను |

| | | |
|---|---|---|
| | | నాశనం చేయవచ్చు. |
| 17 | 17-03-2017 | ప్రత్తి మోళ్ళను ఇళ్ళ వద్ద పొయ్యిలో వాడేందుకు నిలువ చేయకూడదు. ప్రత్తి తీసిన తరువాత ఎండిన మోళ్ళను విచ్చుకోని కాయలను భూమిలో కలియ దున్నుట ద్వారా పురుగు కోశస్థదశలను నాశనం చేయవచ్చు. నీటి వసతి ఉన్నప్పటికీ ప్రత్తిని ఆరు నెలలకు మించి పొడిగించకూడదు. ప్రత్తి మోళ్ళను నిలువ ఉంచినట్లైతే వచ్చే సంవత్సరం గులాబి రంగు పురుగు పెద్ద ఎత్తున ఆశించే అవకాశం ఉంది |

## Chilli (2016-2017)

| Sl.No. | Date of Dissemination | Message |
|---|---|---|
| 1 | 17-09-2016 | పచ్చ రబ్బరు పురుగు - నోవాల్యురాన్ @ 0.75 ఎం. ఎల్./1 లీటరు నీరు లేదా స్పైనోసాడ్ @ 0.25 ఎం.ఎల్./ లీటరు నీరు – పిచికారి |
| 2 | 24-09-2016 | మబ్బులతో కూడిన వర్షాలు: కోనెఫొర ఎండు తెగులు- కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీటరు నీరు + స్ట్రెప్టోసైక్లిన్ 0.1 గ్రా./లీటరు నీరు - పిచికారి |
| 3 | 05-10-2016 | కాండం కుళ్ళు, కొమ్మ ఎండు తెగులు వచ్చే అవకాశం - బ్లైటాక్స్ 3గ్రా. లీటరు నీటిలో పిచికారి లేదా కాబ్రియోటాప్ 600 గ్రా. ఒక ఎకరానికి వాడలి. |
| 4 | 05-10-2016 | బెట్ట పరిస్తితులు - రసం పీల్చు పురుగుల ఉధ్రితి పెరిగే అవకాశం- తెల్ల దోమ నివారణకు పసుపు జిగరు ఎరలను ఎకరానికి 10  అమర్చాలి, ఫిప్రోనిల్ 400 మి. లీ. ఎకరానికి పిచికారి చేయాలి. |
| 5 | 14-10-2016 | వైరస్ తెగుళ్ళు:తెగులు వ్యాపించిన మొక్కలను గమనించి పీకి వేయాలి, కలుపు మొక్కలను తీసివేయాలి, ఎకరానికి 10-15 పసుపు రంగు జిగరు ఎరలను ఏర్పాటు చేయాలి, వైరస్ తెగుళ్ళను వ్యాప్తి చేసే రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ @ 300 గ్రా. లేదా డైఫెంథైయూరాన్ @ 300 గ్రా. ఎకరానికి పిచికారి చేయాలి. |
| 6 | 20-10-2016 | పూత పురుగు-పూత ఎండి రాలిపోవడం, గిడసబారి వంకర తిరిగిన కాయలు- ట్రైయజోఫాస్ 250 మి.లీ ఒక ఎకరానికి పిచికారి,  వారం రోజుల తర్వత క్లోరిపైరిఫాస్ 500 మి.లీ లేదా కార్బోసల్ఫాన్ 400 మి. లీ. పిచికారి లేదా రినాక్సిఫెర్ 60 మి.లీ ఎకరానికి పిచికారి |
| 7 | 04-11-2016 | తెల్ల నల్లి (క్రిందముడత) వచ్చే అవకాశం - ఆకులు తిరగవేసిన పడవ ఆకారం లో కనిపిస్తాయి. నీటిలో కరిగే గంధకము 3 గ్రా. లేదా ప్రొపార్గైట్ 2 మి.లీ. లేదా స్పైరోమెసిఫెన్ 0.8 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 8 | 14-11-2016 | కోనెఫొర ఎండు తెగులు- కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీటరు నీరు + స్ట్రెప్టోసైక్లిన్ 0.1 గ్రా./లీటరు నీరు – పిచికారి |
| 9 | 06-01-2017 | కాయ కుళ్ళు నివారణకు కాప్టాన్ @ 1.5గ్రా. లేదా తాకత్ @ 2మి.లీ. లేదా కాబ్రియోటాప్ @ 3గ్రా. లేదా అమిస్టార్ @ 1మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 10 | 06-01-2017 | తెల్లదోమ: ఎకరానికి 10-15 పసుపు రంగు జిగరు ఎరలను ఏర్పాటు చేయాలి, 5% వేప గింజల కశాయం లేదా 5మి. లీ. వేప నూనెను లీటరు నీటికి కలిపి పిచికారి, జెమిని వైరస్ ని వ్యాప్తి చేసే ఈ తెల్లదోమ నివారణకు |

| | | |
|---|---|---|
| | | ఎసిటామిప్రిడ్ 0.2గ్రా. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా. లేదా ట్రయజోఫాస్ @ 1.25 మి.లీ. లేదా డైఫెంథైయూరాన్ @ 1.25 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 11 | 03-02-2017 | మొక్కల మీద మిరపకాయలను పండనీయరాదు, కాయకోసే ముందు సస్యరక్షణ మందులు పిచికారి చేయరాదు, రాత్రిళ్ళు మంచు బారిన పడకుండా కాయలను కప్పి ఉంచాలి, 10 శాతానికి మించి ఎక్కువ తేమ ఉండకుండా ఎండబెట్టాలి. తాలు కాయలను, మచ్చకాయలను వేరు చేయాలి. |
| 12 | 03-02-2017 | కాయ కుళ్ళు నివారణకు కాప్టాన్ @ 1.5గ్రా. లేదా తాకత్ @ 2మి.లీ. లేదా కాబ్రియోటాప్ @ 3గ్రా. లేదా అమిస్టార్ @ 1మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 13 | 13-02-2017 | మొక్కల మీద మిరపకాయలను పండనీయరాదు, కాయకోసే ముందు సస్యరక్షణ మందులు పిచికారి చేయరాదు, రాత్రిళ్ళు మంచు బారిన పడకుండా కాయలను కప్పి ఉంచాలి, 10 శాతానికి మించి ఎక్కువ తేమ ఉండకుండా ఎండబెట్టాలి. తాలు కాయలను, మచ్చకాయలను వేరు చేయాలి. |
| 14 | 01-03-2017 | నాణ్యత పెరుగుటకు సూచనలు: అఫ్లోటాక్సిన్ వృద్ధి కాకుండా మిరప కాయలను పాలిథీన్ పట్టాల మీద లేదా సిమెంట్ గచ్చు మీద ఎండబెట్టాలి. నిల్వచేయడానికి తేమ లేనటువంటి శుభ్రమైన గోన సంచుల్లో కాయలను నింపాలి. కాయలు నిగనిగ లడుతూ ఉండాలని ఏ విధమైన రసాయనాలను, రంగులను వాడకూడదు. |
| 15 | 01-03-2017 | కాయ కుళ్ళు నివారణకు కాప్టాన్ @ 1.5గ్రా. లేదా తాకత్ @ 2మి.లీ. లేదా కాబ్రియోటాప్ @ 3గ్రా. లేదా అమిస్టార్ @ 1మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 16 | 17-03-2017 | మొక్కల మీద మిరపకాయలను పండనీయరాదు, కాయకోసే ముందు సస్యరక్షణ మందులు పిచికారి చేయరాదు, రాత్రిళ్ళు మంచు బారిన పడకుండా కాయలను కప్పి ఉంచాలి, 10 శాతానికి మించి ఎక్కువ తేమ ఉండకుండా ఎండబెట్టాలి. తాలు కాయలను, మచ్చకాయలను వేరు చేయాలి |
| 17 | 19-05-2017 | అనేక రకాలైన చీడపీడలను మరియు తెగుళ్ళను నివారించుకొనుటకు వేసవి లో లోతు దుక్కులు దున్నుకోవడం తప్పనిసరి. |